దర్పణాలు - ప్రతిబింబాలు

పల్లవి : నునుపైన తలం పై పతనం చెందిన కాంతి కిరణం
పరావర్తనం చెందును తిరిగదే యానకం లోకి మరలి ॥నునుపైన॥

చరణం: పరావర్తనం చెందే తలాల్ని దర్పణాలని అంటుంటారు
దర్పణాలని అంటుంటారు
ముఖం చూసుకునే అద్దాలన్నిటినీ దర్పణాలనే అంటుండాలి
దర్పణాలనే అంటుండాలి
పరావర్తన తలం సమతలం ఐన దర్పణమే సమతల దర్పణం
ఐన దర్పణమే సమతల దర్పణం
గోళాకార దర్పణాలకు పరావర్తన తలము వక్రము
పరావర్తన తలము వక్రము

హొయ్ ....
పరావర్తన నియమాల్ తప్పవుగా ఏ దర్పణమయినా
పతన పరావర్తన కిరణాలుండు లంబాని కిరుప్రక్క
పరావర్తన నియమాల్ తప్పవుగా ఏ దర్పణమయినా
పతన పరావర్తన కోణాలేమో సరి సమాన మగును ॥నునుపైన॥

చరణం: మిథ్యా ప్రతిబింబాలు ఎప్పుడూ నిటారుగానే కనబడుతుంటవి
నిటారుగానే కనబడుతుంటవి
కంటితో మాత్రమే చూడగలము గానీ తెరమీద పట్టలేము వాటిని
తెరమీద పట్టలేము వాటిని
నిజ ప్రతిబింబాలెప్పుడైననూ ఏర్పడుతుంటవి తలక్రిందులుగా
ఏర్పడుతుంటవి తలక్రిందులుగా
కంటితో చూడను వీలుండదు మరి అందుకే తెరపై పట్టి చూస్తము
అందుకే తెరపై పట్టి చూస్తము

హొయ్ ....
దర్పణం లోన ఏర్పడు ప్రతిబింబం మిథ్యా ప్రతిబింబం
దర్పణం ముందు ఏర్పడు ప్రతిబింబం అది నిజ ప్రతిబింబం
సమాన మిథ్యా ప్రతి బింబమేర్పరచు సమతల - దర్పణం
చిన్న మిథ్య ప్రతిబింబాలేర్పరచు కుంభకార దర్పణం ॥నునుపైన॥

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

రచన
వి.నాగమూర్తి